



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, జూన్ 17 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 246

# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

## అత్యున్నత పురస్కారంతో సత్కరించిన సైప్రస్

**న్యూ ఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీవిదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం ప్రధాని సైప్రస్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీకి అరుదైన గౌరవం లభించింది. ఆ దేశ అత్యున్నత పురస్కారంతో మోదీని అకడి ప్రభుత్వం సత్కరించింది. సైప్రస్ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్'ని ప్రధాని అందుకున్నారు. ఈ అవార్డుతో తనను సత్కరించినందుకు సైప్రస్ ప్రభుత్వానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ఆహ్వానం మేరకు ప్రధాని



సైప్రస్ వెళ్లారు. జూన్ 15, 16 తేదీల్లో ప్రధాని అక్కడ పర్యటించనున్నారు. కాగా గడిచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని సైప్రస్ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు.ప్రధాని మోదీ.. సైప్రస్ పర్యటన అనంతరం ప్రధాని కెనడాలో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అనంతరం క్రొయేషియాలో కూడా పర్యటించనున్నారు.

# వైద్య కళాశాలల్లో

## పూర్తి స్థాయి వసతులు ఉండాలి : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** వైద్యశాఖ అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని మెడికల్? కాలేజీలు, ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణ, ఇతర అంశాలపై సీఎం చర్చించారు. ఈ సమీక్షకు మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధి కారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని కళాశా లల్లో మూడేళ్లలోగా వసతుల నిర్మాణం పూర్తి అవ్వాలని నిర్దేశించారు. ప్రతి కళాశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు అధికారుల కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైద్య కళాశాలల అవసరాలు, నిధుల వివరాలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీల భర్తీ, సిబ్బంది ప్రమోషన్లపై



చర్చించారు.అనుబంధ ఆస్పత్రుల్లో పరికరాలు, సరిపడా పడకలను పెంచాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ అనుమతులకు తాను చొరవ తీసుకుంటానని తెలిపారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా బోధించాలని కోరారు. జపాన్‌లో తెలంగాణ నర్సులకు డిమాండ్ ఉందని అన్నారు. ఆస్పత్రుల్లో రోగులు, వైద్యుల మానిటరింగ్ కోసం యాప్‌పై అధ్యయనం చేయాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలపై ప్రతి నెల మూడో వారం సమీక్ష నిర్వహించాలని వైద్యశాఖ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రైతు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా


**-తొమ్మిది రోజుల టైమ్.. రైతు భరోసా డబ్బులేస్తాం**
**-రైతుల కోసం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**
**-కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం**
**-టిఆర్ఎస్ నేతలు పదేళ్లు పంట నష్టం పరిహారం గురించి పట్టించుకోలేదు**
**-రైతు నేస్తం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్:** రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని అన్నదాతల అందరి ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు (సోమవారం) రాజేంద్రనగర్



లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.రైతు నేస్తం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బటన్ నొక్కగానే%% రైతు ఖాతాల్లోకి టింగ్ టింగ్ మంటూ రైతు భరోసా నిధులు జమ అవుతాయని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలోని సాగు యోగ్యమైన, రైతన్నలు సాగు చేసుకుంటున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.ఎన్ని ఎకరాలు సాగు చేస్తే ఆ మొత్తం ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ అవుతాయి, ఎలాంటి లిమిట్ లేదు అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలలకు ఎకరాకు 12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయి అన్నారు. భూమిలేని నిరుపేదలు వారు వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలబడుతున్న పేదలకు కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12,000 చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, రాష్ట్ర ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో మొత్తం 3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ పోతే ఇక మాకు పుట్టగతులు ఉండవని పదేళ్లు పాలించిన వారు ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం రాష్ట్ర ప్రజలు గుర్తించాలి అన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఈ ప్రభుత్వం నిటారుగా నిలబడింది అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు అరచేతిలో పెట్టుకొని ఆశీర్వదించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# మరింత వేగంగా యూపీఐ సేవలు



**న్యూఢిల్లీ:** యూపీఐ పేమంట్స్అత్యంత వేగంగా జరుగుతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త రూల్స్ ప్రకారం నేటి నుంచి ఈ మార్పు కనిపించింది. యూపీఐ కంపెనీలు, బ్యాంకులు, పేమెంట్స్ యాప్స్ అన్నీ.. ఆర్థిక లావాదేవీల విషయంలో తమ సమయాన్ని తగ్గించుకోవాలని ఎన్పీసీఐ చేసిన సూచన మేరకు .. యూపీఐ పేమెంట్స్ స్పీడ్‌ను పెంచేశారు. కొత్త రూల్స్ ప్రకారం కేవలం 15 సెకన్లలో యూపీఐ పేమెంట్స్ పూర్తి అవుతున్నాయి. డబ్బులు పంపినా లేక రిసీవ్ చేసుకున్నా.. కావాల్సి ఉంటుంది. గతంలో ఇది 30 సెకన్లు ఉండేది. ఒకవేళ ట్రాన్‌జాక్షన్ తప్పు జరిగితే, దాని అప్డేట్ గురించి ఎక్కువ సేపు ఎదురుచూడాల్సిన అవసరం లేదు

# తెలుగు రాష్ట్రాల్లో టెన్షన్ పుట్టిస్తున్న కేసులు

**హైదరాబాద్,** పంచాన్ని షేక్ చేసిన మాయదారి కరోనా మళ్లీ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 260 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కోవిడ్ కేసులు నమోదు కావడం ఆందోళన కల్గిస్తోంది. తెలంగాణలో తాజాగా తొలి కొవిడ్ కేసు నమోదైంది. కూకట్ పల్లి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడుకి కరోనా పాజిటివ్ అని తేలింది. వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వైద్యు డు ఆదివారం నుంచి జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో ఆయనకు పరీక్ష చేయించుకోగా.. కొవిడ్ పాజిటివ్ అని తేలింది.. రాష్ట్రంలోనూ తొలి కేసు నమోదవ్వడంతో తెలంగాణ వైద్య



ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కొవిడ్ బాధితుల కోసం గాంధీ ఆస్పత్రిలో ఇప్పటికే 25 పడకల వార్డును సిద్ధం చేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా కొంతమందిలో లక్షణాలు కనిపిస్తున్నాయని గాంధీ ఆసుపత్రి డా.సునీల్ చెబుతున్నారు. ఎవరికైనా సింటమ్స్ కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని సూచించారు

# నిలకడగానే సోనియా గాంధీ ఆరోగ్యం

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఉద´ర సంబంధిత సమస్యలతో ఢిల్లీ లోని సర్ గంగారం దవాఖానలో చేరారు. ప్రస్తుతం సోని యా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ఆసుపత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ తెలిపారు. గ్యాస్ట్రోఎం టరాలజీ వైద్యులు సోనియాని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఉదర సంబంధిత సమస్యలతో సోనియా గాంధీ ఆదివారం రాత్రి ఢిల్లీలోని ఆసుపత్రిలో



చేరారు. ఈ నెల 9వ తేదీన ఇదే ఆస్పత్రిలో సోనియా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న సోనియా గాంధీకి వైద్యులు చికిత్స అందించారు

# ఇంటర్ సప్లిమెంటరీ

## ఫలితాలు విడుదల.. ఫస్టియర్‌లో 67.. సెకండియర్‌లో 50శాతం పాస్

**హైదరాబాద్, జూన్ 16 :** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదల య్యాయి. ఈసారి ఫస్టియర్ 67.4 శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి




29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు.పెరిగిన ఉత్తీర్ణతాశాతం ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86 శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు.కోర్సుల వారీగా..కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీపీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండయర్‌లో 38.02శాతం ఉత్తీర్ణత సాధించారు.

# జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు ఆరాటం

## మంత్రి సీతక్క సెటైర్

**హైదరాబాద్, జూన్ 16:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్య మంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ



సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజర య్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతా నన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవ సరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# రేవంత్ ప్రభుత్వం

## వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసింది: హరీష్‌రావు




**హైదరాబాద్:** రేవంత్ ప్రభుత్వం వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేసిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శలు చేశారు. వైద్య కళాశాలల్లో కనీస వసతులు లేవని ఎన్ఎంసీ లేఖ రాసిందని గుర్తుచేశారు. తెలంగాణలో కనీసం కోవిడ్ కిట్లు లేవని మండిపడ్డారు. దేశంలో 90వేల కరోనా కేసులు ఉంటే.. రాష్ట్రంలో కనీసం కోవిడ్ టెస్ట్‌లు కూడా చేయడం లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు.రేవంత్ ప్రభుత్వానికి ఏ విషయంలోనూ స్పష్టత లేదని మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పారు. రుణమాఫీ, రైతుభరోసా, యువవి కాసం... ఇలా అన్ని అంశాల్లోనూ ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిందేమీ లేదు... కానీ, ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో సీఎం క్యాంపు కార్యాలయం మాత్రం సిద్ధమైందని చెప్పుకొచ్చారు. సీఎం క్యాంపు కార్యాలయం కోసం రోడ్డును కూడా విస్తరణ చేస్తున్నారని అన్నారు. నలుగురు ఎమ్మె ల్యేలు హైకోర్టుకి వెళ్లడం అంటే సొంత ప్రభు త్వంపై తిరుగుబాటు అన్నట్లేనని విమర్శించారు

# ఇరాన్ క్షిపణి దాడిలో దెబ్బతిన్న

## ఇజ్రాయెల్‌లోని యూఎస్ ఎంబసీ

**ఇరాన్:** పశ్చిమాసియా మళ్లీ భగ్గుమంది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం మొదలైంది. క్షిపణులు, డ్రోన్లతో ఇరు దేశాలు దాడులు ప్రతిదాడులకు పాల్పడుతున్నాయి. ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. దీంతో టెహ్రాన్ సైన్యానికి చెందిన అత్యున్నత అధికా రుల తోపాటు పదుల సంఖ్యలో అణు శాస్త్రవే త్తలు మృతి చెందారు.ఇజ్రాయెల్ దాడులకు ఇరాన్ కూడా అదేరీతిలో ప్రతిస్పదిస్తున్నది. ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్నది. ఇరాన్ జరిపిన దాడుల్లో జెరూసలేంలోని అమెరికా రాయబార కార్యాలయం) స్వల్పంగా



దెబ్బతిన్నది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణి యూఎస్ ఎంబసీ సమీ పంలో పడింది. దీంతో రాయబార కార్యాలయా నికి స్వల్ప నష్టం వాటిల్లినట్లు ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి తెలిపారు.

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

**- ఐదుగురు మహిళా కార్మికులు మృతి**

**ఉత్తర ప్రదేశ్:** ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అమ్రోహా లోని బాణసంచా ఫ్యాక్టరీ లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద చిక్కుకుని పలువురు గాయప డ్డారు.సోమవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. అది అక్రమంగా నిర్వహిస్తున్న బాణసంచా ఫ్యాక్టరీగా తెలిసింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళా కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. 12 మంది గాయపడ్డారు. పేలుడు తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో శిథిలాలు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. పేలుడు ధాటికి సమీపంలోని భవనా లు కూడా దెబ్బతిన్నాయి.



సమాచారం అందు కున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, జూన్ 17 2025

## చేగుంట లోని రైతు వేదిక కార్యక్రమంలో

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య,**



**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్** చేగుంట తపస్ మండల శాఖ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శులు పట్లూరి యాదగిరి, సురేందర్, సోనమైన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండలం చందాయిపేట


**దుర్గామాతను దర్శించుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆవుల రాజిరెడ్డి.**



**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చందయిపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గ భవాని జాతరకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి.మరియు వారితోపాటు నర్సపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ,ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, పద్మ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మోజామిల్, ట్రెజరర్ బాల్ రెడ్డి, ఓబీసీ సెల్ అన్నం ఆంజనేయులు, ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాగ్య రాజ్, పబ్బ నగేష్, అయిత పరంజ్యోతి,అంజ గౌడ్, మహుమద్ అలి, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, బాస రాజ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## చందాయిపేట దుర్గామాత ఉత్సవాల్లో

**అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు**



**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలంలో చందాయ పేట దుర్గామాత ఉత్సవాలు రెండో రోజు భాగంగా ఈరోజు ఉదయంనే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఉదయం 6 గంటల నుండే ఓడి బియ్యం మహిళలు సాయంత్రం వరకు పోయడం జరిగినదిజరిగినది.ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు , పోతురాజు వేషాలతో, గావు రంగాలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని దుర్గామాత గుడి కమిటీ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పినారు.

## బదురుల పాఠశాలను డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలి

**విద్యాశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ విన్నవించిన పాఠశాల చైర్మన్ బాబా గౌడ్**



**పాపన్నపేట,జూన్,16, మెదక్ టుడే న్యూస్:** కరీంనగర్ పట్టణంలో ఉన్న బదురుల (చెవిటి ,మూగ) పాఠశాలను ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలని ఆ పాఠశాల చైర్మన్ రామతీర్థం బాబా గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం సచివాలయంలో విద్యాశాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ చెవిటి మూగ విద్యార్థులకు కరీంనగర్లో కేవలం పదవ తరగతి వరకు ఉండడంతో ఆ విద్యార్థులు పై చదవులు చదవడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు . విద్యార్థుల సాధక బాధకాలు, వారి దయనీయ స్థితి దృష్టిలో పెట్టుకొని వారి పాఠశాల స్థాయిని ఇంటర్ ,డిగ్రీ వరకు పెంపొందించాలని కోరామన్నారు .దీంతో ఆమె సానుకూలంగా స్పందించినట్లు పాఠశాల చైర్మన్ రామతీర్థం బాబా గౌడ్ వెల్లడించారు. అనితా రామచంద్రన్ సానుకూలంగా స్పందించడం పట్ల బాబా గౌడ్ ఆమెకు ధన్యవాదాలు తెలిపారు..

## భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో



**పాపన్నపేట,జూన్,16,మెదక్ టుడే న్యూస్:** భూభారతి రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఆర్డీవో రమాదేవి పేర్కొన్నారు.సోమవారం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన సదస్సు తీరును ఆమె పరిశీలించారు.స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈసందర్బంగా స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్,ఆర్ఐ శరత్ తదితరులు ఉన్నారు.

## శాస్త్రవేత్తలతో మేలు..నిధులు జమ




**పాపన్నపేట,జూన్,16,మెదక్ టుడే న్యూస్:** జిల్లా లోని 2 లక్షల 26 వేల మంది రైతులకు రూ. 140 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.పొడ్చన్ పల్లి రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆయన మెదక్ ఎమ్మెల్యే రోహిత్,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తో కలిసి పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా లోని రైతులకు రైతు భరోసా నిధులు విడుదల అవుతున్నాయన్నారు.మరో తొమ్మిది రోజులలో మిగిలిన 35 వేల మంది రైతులకు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఎకరానికి రూ. 6 వేలు,సన్నరకం వరికి రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ వలన శాస్త్రజ్ఞుల సూచనలతో రైతులకు మేలు జరుగుతుం దన్నారు.అనంత రం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడారు.రైతుల సంక్షేమం గురించి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రూ. 22 వేల కోట్లతో రుణమాఫీ చేసిందన్నారు.రైతు భరోసా కు నిధులు,రాష్ట్ర ప్రజల కోసం సన్నబియ్యం అందిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పిందని విమర్శించారు.ఈసందర్బంగా జిల్లా వ్యవసాయ టెక్నికల్ సిబ్బంది వందన,యాదగిరి, ఉద్యానవన శాఖాధికారి ప్రతాప్ సింగ్,మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు అభిలాష్,అసిఫ్,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, పాల్గొన్నారు.

## అల్లాదుర్గ్, పెద్ద శంకరంపేట్, రేగోడ్, టేక్మాల్, పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు




**మెదక్ జూన్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** పోలీస్ స్టేషన్ల చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్స్, రైటర్ రూమ్ లను పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు సీసీ కెమెరాల పని తిరు గురించి సంబంధిత ఎస్ హెచ్ ఓ లకు అడిగి తెలుసుకున్నారు.డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్, జూదం, పేకాట, వంటి వాటిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్ల లో రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసెబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

**85 దరఖాస్తులు స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జూన్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపుకలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 85దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.భూ సమస్యలు -36, పింఛన్లు -02 ఇందిరమ్మ ఇండ్లు -17, ఇతర సమస్యలు -30 మొత్తం 85 వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**మెదక్.. పాపన్నపేట మండలం జూన్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** రైతు నేస్తం రైతన్నల నేస్తం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు రైతులకు కుటుంబాల్లో నెలకొన్న పండుగ వాతావరణం ప్రతి మంగళవారం అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో 57 రైతు వేదికలలో సుస్థిర వ్యవసాయంపై సలహాలు సూచనలు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచ న్ పల్లి రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్,ఉద్యానవన శాఖాధికారి ప్రతాప్ సింగ్,మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు అభిలాష్,అసిఫ్,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,రైతు నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలని సదుద్దేశంతో అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. రైతాంగానికి భరోసా కల్పించే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని 57 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం శాస్త్రవేత్తలతో సుస్థిర వ్యవసాయంపై సలహాలు సూచనలు అందించడం , రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపేలా శాస్త్రవేత్తల సలహాలు సూచనలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా , రైతు బీమా, రుణమాఫీ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సుమారు 02 కోట్ల రూపాయలు వ్యయంతో 57 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని రైతు నేస్తం రైతన్నల నేస్తం ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. మన జిల్లాలో రైతు భరోసా రైతులకు 2, లక్షల 26,000 మంది రైతులకు 140 కోట్ల రూపాయలు ఇప్పటికే రైతుల ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 35 వేల మంది రైతులకు రాబోవు తొమ్మిది రోజుల్లో వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈరోజు ప్రారంభించడం జరిగిందని రైతులందరికీ సీజన్ కు ఎకరానికి 6000 రూపాయలు చొప్పున జమవుతాయని చెప్పారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలు ప్రభుత్వ సలహాలు సూచనలతో జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అధిక లాభం వచ్చే విధంగా

ఆధునిక వ్యవసాయంపై సలహాలు సూచనలు అందిస్తారని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి... సీఎం రేవంత్ రెడ్డి



**మెదక్ జూన్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ

రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కు ప్రణాళికలులిరైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా వ్యవసాయ అధికారి, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి హాజరయ్యారు.ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆ దాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారురాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు.

# పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబి వ్యాధి నియంత్రణ చేయవచ్చు.. వైద్యుల సూచనలు

**కులకచర్ల, జూన్ 16 :** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబి వ్యాధిని నియంత్రణ చేయవచ్చని కుల్కచర్ల డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పేసెంట్లకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాకర్ట్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. టీబీ బారిన పడిన బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా టీబి వ్యాధిని నయం చేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా



ఐదుగురు టీబీ పేషెంట్లకు హెల్త్ అసిస్టెంట్ హకీంపేట్ శ్రీనివాసరావు న్యూట్రిషన్ కిట్లను స్వయంగా ముందుకు వచ్చి అందించారు.

# 18న చెన్నూరులో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశపరీక్ష

**చెన్నూరు, జూన్ 16:** ప్రస్తుత విద్యా సంవత్సరానికిగాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల మండలస్థాయి ప్రవేశ పరీక్షను ఈ నెల 18న చెన్నూరులో నిర్వహించనున్నారు. దీనిద్వారా హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. బుధవారం ఉదయం 10 గంటలకు పోటీలను చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఈమేరకు ఎంఈవో రాధా కృష్ణమూర్తి, మండల ఇన్‌చార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు ఫణి రాజా వెల్లడించారు. ఈ ప్రవేశపరీక్షలో పాల్గొనే




విద్యార్థులు 2016 సెప్టెంబర్ 1 నుంచి 2017, సెప్టెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అదేవిధంగా వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకొని ప్రింట్ కాపీని తీసుకొని రావాలని కోరారు.

# చెట్టును ఢీకొట్టిన కారు.. ఇద్దరు మృతి

**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా బీర్సాయిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ఈర్ల రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో వస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఉట్నూరు మండలం బీర్సాయిపేట వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసు




లు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను ఉట్నూర్ దవాఖానకు తరలించారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం..

## కాల్వశ్రీరాంపూర్ ఆయూష్ డాక్టర్ నిహారిక

**కాల్వశ్రీరాంపూర్. జూన్ 16 :** యోగా చేయడం వల్ల మానసికంగా, ఆరోగ్యంగా ఉంటామని ఆయుష్ డాక్టర్ నిహారిక అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రి ఆయుష్ డాక్టర్ నిహారిక బాల బాలికలకు సోమవారం యోగా తరగతులు నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ నిహారిక మాట్లాడుతూ ప్రతీరోజూ యోగా చేయడం వల్ల అనారోగ్యాలు దరిచేరకుండా ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. మానసికంగా ఎంతో ఉత్సాహంగా ఉంటామన్నారు. యోగా, నడకతో, మెడిటేషన్ తో విద్యార్థులలో ఏకాగ్రత పెరిగి చదువులో



ఎంతో ముందుంటారు అన్నారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా పిల్లలతోపాటు పెద్దలు, మహిళలు యువతీ యువకులు యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సునీత, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈఓ శ్రీనివాస్, వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశలు మౌనిక, సరోజన, శారద తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే

## వెంటనే పరిష్కారం : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

**చర్లపల్లి, జూన్ 16 :** చర్లపల్లి డివిజన్ పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లి, కుషాయిగూడలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను శానిటరి అధికారి సుదర్శన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌ను స్వచ్ఛ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొవాలని ఆమె సూచించారు. డివిజన్‌లోని కాలనీవాసులు స్వచ్ఛత పాటించ డంతోపాటు చెత్త సేకరించే సిబ్బందికే చెత్తను అందించాలని ఆమె సూచించారు. డివిజన్‌లో



పారిశుద్ధ్య సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతరామిరెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, గోపాల్‌యాదవ్, భానుచందర్, మల్లేశ్‌లతోపాటు జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి : వెంకట మోహన్‌రావు

**రామవరం, జూన్ 16 :** కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ పనులను పూర్తి చేస్తామని, ఉద్యోగులను పలుమార్లు కార్యాలయాలకు తిప్పుకోకుండా వారి సమస్యలను త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషి చేస్తానని కొత్తగూడెం ఏరియా డిప్యూటీ జీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్‌రావు తెలిపారు. సోమవారం విధుల్లో చేరిన సందర్భంగా పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, సిబ్బంది, జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట మోహన్‌రావు మాట్లాడుతూ.. అందరి సహకారంతో నిజాయితీగా పనిచేస్తూ పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవై పి.ఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి, మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సేన్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీలు, ఏఐటీయూసీ యూనియన్ కె.సౌజన్య, ఐఎన్‌టీయూసీ యూనియన్ సీహెచ్.సాగర్, ప్రసాద్, ఉమర్, కిశోర్, అరవింద్, వెంకట రమణ, సౌజన్య, శివ చరిత, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేధింపులకు భయపడం.. కలిసికట్టుగా ఎదుర్కొంటాం : ఎమ్మెల్సీ

**జగిత్యాల, :** వేధింపులకు తాము భయపడేది లేదని నిజామాబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవితకు ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ%ొ% బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా తమ నేతలపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని, ఇలాంటి వేధింపులకు తాము భయపడబోమని, ధైర్యంగా అందరం కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు. వానాకాలం పంట సీజన్ మొదలైందని, రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నార్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ) అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చిందని, అది కూడా 60శాతం మంది రైతులకే ఇచ్చిందని, మిగిలిన 40శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా.. లేదా రైతులందరికీ వర్తింపజేస్తారా.. అనే దానిపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన మాట తప్పిందన్నారు. కనీసం వృద్ధులకు ఇచ్చే పింఛన్లు కూడా పెంచిన పాపాన పోలేదని, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదని.. ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. మాట్లాడుతూ%ొ% బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా తమ నేతలపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని, ఇలాంటి వేధింపులకు తాము భయపడబోమని, హామీల అమలుపై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని, తమ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు. ఇటీవలే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ను విచారించగా, తాజాగా కేటీఆర్ ను సైతం ఏసీబీ విచారిస్తోందన్నారు .తాయు వేధింపులకు భయపడే వారం కాదని, కేటీఆర్ విచారణకు హాజరయ్యారన్నారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ భవన్ కు తాళం వేయడం దుర్మార్గమని, తమ కార్యక ర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమ న్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన మాట తప్పిందన్నారు. తమ పార్టీ లోపాలను సవరించుకుంటామని, తమ మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కాగా, తమ పార్టీ ఎంపీ దామోదర్ రావు ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు నవదుర్గ ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారన్నారు. అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ మరో రూ.10 లక్షలు ఇచ్చారన్నారు.

# చెత్త రహిత పట్టణంగా హుస్నాబాద్..

## ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి

**హుస్నాబాద్ టౌన్, జూన్ 16 :** హుస్నాబాద్ పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున గౌడ్ కోరారు. హుస్నాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మంచినీటి ట్యాంకును కమిషనర్‌తోపాటు పలువురు సిబ్బంది సోమవారం క్లోరినేషన్ చేసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తాటి మల్లికార్జున గౌడ్ ప్రజలతో మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు మున్సిపల్ సిబ్బందితో సహకరించాలని కోరారు. ఇండ్లలో తడి, పొడి, హానికరమైన చెత్తను వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తడి చెత్తను ఇళ్లలోనే సేంద్రియ ఎరువుగా మార్చుకొని మొక్కలకు వేయాలని..




తద్వారా చెత్త ఉత్పత్తి తగ్గిపోతుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని కమిషనర్ మల్లికార్జున గౌడ్ సూచించారు. చెత్తను మురికి కాలువలలో కానీ.. చుట్టుపక్కల గానీ వేయకుండా మున్సిపల్ వాహనాలకే ఇవ్వడం వల్ల పట్టణం పరిశుభ్రంగా ఉంటుందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కమిషనర్ మల్లికార్జున గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రావు, టీఓ రోహిత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల్ ఎల్లం, పర్యావరణ అధికారి డి. రవికుమార్‌తో పాటు పలువురు వార్డు అధికారులు పాల్గొన్నారు.

# కర్రలు, కత్తులతో అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసులు


**ఏటూరు నాగారం :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని అడవిలో ఆదివాసులు వేసుకున్న గుడిసెలను కూల్చివేసినందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కత్తులు, కర్రలతో ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరగబడ్డారు. గుడిసెలను అధికారులు తీసుక వచ్చిన జెసిబి, ట్రాక్టర్లను వెనక్కి పంపించారు. అటవీ శాఖ అధికారుల తీరుపై ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై



ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# బ్లాక్‌మెయిల్, అత్యాచార యత్నం కేసులో కేరళ పూజారి అరెస్టు

**బెంగుళూరు:** ఓ మహిళను బ్లాక్‌మెయిల్ చేసి, ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన కేరళ పూజారికర్నాటక పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో పూజారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. అరెస్టు చేసిన వ్యక్తిని అరుణ్‌గా గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. కేరళలోని పెరింగొట్టుకుర ఆలయంలో అతను పూజారిగా చేస్తున్నారు. ఆ ఆలయంలోని ప్రధాన పూజారిగా ఉన్న ఉన్ని దామోదరన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బాధితురాలికి.. ఆ గుడికి వెళ్లాలంటూ ఆమె మిత్రులు సలహా ఇచ్చారు. బెంగుళూరుకు చెందిన ఆ మహిళ.. ఆలయానికి చెందిన వీడియోను చూసి ఆ గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నది. ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తన ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోతాయని ఆమె భావించింది. పూజ చేసేందుకు ఆలయానికి వెళ్లిన సమయంలో బాధితురాలికి నిందితుడు పరిచయం అయ్యాడు. పూజారులతో సంప్రదింపులు జరిపిన తర్వాత వారిపై బాధితురాలికి నమ్మకం కలిగింది. అయితే ఆ తర్వాత వాట్సాప్ వీడియో కాల్స్ చేస్తూ ఆమెతో



అసభ్యంగా ప్రవర్తించారు పూజారులు. ఆమె దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, చేతబడి చేస్తానని బెదిరించారు. గుడికి పిలిచి సహకరించాలని ఆమెను బెదిరించారు. అసంబద్ధమైన శృంగారం చేయాలని వాళ్లు బలవంతం చేసినట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపారు. తనకు తమిళం, కన్నడ భాషలు తెలుసు అని ఆమె పోలీసులకు చెప్పింది. పూజ చేస్తామని చెప్పి ఆ పూజారులు 24 వేలు డిమాండ్ చేశారు. ఆమె మొబైల్ నెంబర్ తీసుకున్నారు. అరుణ్, ఉన్ని దమోదరన్ పూజారులు ఆ తర్వాత ఆమెకు పదేపదే కాల్స్ చేశారు. మీ కుటుంబంపై చేతబడి చేశారని, దాన్ని పోగొట్టేందుకు పూజలు చేస్తామని ఆ మహిళను నమ్మించారు. తన ఆదేశాలు ఫాలో కావాలని ఆమెను ఆదేశించారు. నిందితుడు న్యూడ్ కాల్ చేసి.. బాధితురాలిని కూడా నగ్నంగా వీడియో కాల్ చేయాలన్నాడు. దీనికి ఆమె ఒప్పుకోలేదు. పిల్లలపై చేతబడి చేస్తానని మళ్లీ బెదిరించి, ఆమెను లొంగిపోవాలన్నాడు. ప్రత్యేక పూజల కోసం కేరళకు రావాలని పూజారి మళ్లీ బెదిరించాడు. బ్లాక్ మ్యాజిక్ భయంతో కేరళకు వెళ్లిందామె. పూజలు చేసిన తర్వాత ఆ మహిళను కారులో అడవికి తీసుకెళ్లారు. ఆమెతో శృంగారం చేసేందుకు ప్రయత్నించారు. పూజ పూర్తి అయ్యేందుకు ఇది తప్పదన్నారు. అయితే వారి నుంచి తప్పించుకున్న ఆ మహిళ.. బెంగుళూరులోని బెల్లాండుర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు చెప్పారు.

# జనగణనకు గెజిట్ విడుదల చేసిన కేంద్రం

ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ( ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. కేంద్ర హోం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో జరుగనున్న ఈ ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. 2027 మార్చి 1వ తేదీ నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు.



డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన–కులగణనను చేపట్టనున్నట్లు వివరించింది. 16 ఏండ్ల తర్వాత..దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత. దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1931 నుంచి ఒకే విధమైన ప్రశ్నలే అడుగుతూ వస్తున్నారు. అయితే 1951 నుంచి ఇప్పటి వరకు అడగని ఒక ప్రశ్న ఈసారి జనగణనలో అడుగుతారు. అదే మీ కులం ఏంటి? అని. ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల గురించి సమాచారం ఇంతకు ముందే ఉంది. అయితే ఈసారి జనగణనలో ప్రతి ఒక్కరికీ తమ కులం గురించి చెప్పే ఆప్షన్ ఉంటుంది. జనాభా లెక్కల సేకరణలో ఈసారి వస్తున్న పెద్ద మార్పు ఇదే. 1931 తర్వాత ఇప్పుడు జనగణన, కులగణనను ఒకేసారి చేపడుతున్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, జూన్ 17 2025

## రాష్ట్రంలో నడిసేటివన్నీ డైవర్షన్ పాలిటిక్సే..
# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



### హామీలన్నీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**జగిత్యాల, జూన్ 16 :** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని, నడిసేటివన్నీ డైవర్షన్ పాలిటిక్స్ అని నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత స్పష్టం అన్నారు. జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతతో కలిసి పాల్గొన్నారు. అంతకు ముందు సంప్రదాయ బద్ధంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ ఎంపీ దామోదర్ రావు, ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారని, అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత మరో రూ.10 లక్షలు ఇచ్చారన్నారు.రాష్ట్రంలో వానాకాలం పంట సీజన్ మొదలైందనీ, రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చిందన్నారు. అది కూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చిందని, మిగిలిన 40 శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలనీ డిమాండ్ చేశారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా, రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పింఛన్లు పెంచలేదని, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదనీ, ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. హామీల అమలుపై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని మా పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చి ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు.మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ని విచారణ చేసిందని, సోమవారం కేటీఆర్ ని ఏసీబీ విచారిస్తోందన్నారు. మేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదనీ, కేటీఆర్ విచారణకు హాజరయ్యారని పేర్కొన్నారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ఈ ప్రభుత్వం తెలంగాణ భవన్ కు తాళం వేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమని, మా పార్టీ కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు. అనంతరం కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు.. నర్సాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన



**నర్సాపూర్, జూన్ 16:** స్కూల్‌కు వెళ్లేందుకు బస్సు సదుపాయం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డెక్కారు. గతంలో మూడు బస్సులు ఉండగా.. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క బస్సు కూడా నడపకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామ సమీపంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలకు వస్తుంటారు. దీంతో నర్సాపూర్ నుంచి జక్కపల్లి మోడల్ స్కూల్ వరకు ఉదయం మూడు బస్సులు, సాయంత్రం బస్సులు నడిచేవి. కానీ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క బస్సు కూడా నడపలేదు. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వారు బైఠాయించి ఆందోళనకు దిగారు.నర్సాపూర్ నుంచి మోడల్ స్కూల్ వరకు బస్సు సర్వీసులను నడిపించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించిన నినాదాలు చేశారు. దీంతో చాలాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. బస్సు సౌకర్యం గురించి డిపో మేనేజర్‌ను అడిగితే.. ఈ నెల 20వ తేదీ తర్వాత వేస్తామని చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్సై జగన్నాథంతో తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల అధిక డబ్బులు వెచ్చించి ఆటోల్లో వెళ్లాల్సి వస్తుందని.. డబ్బులు పెట్టలేని వారు ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డిపో మేనేజర్‌తో ఎస్సై జగన్నాథం మాట్లాడి రేపటి నుంచే బస్సు సర్వీసులు నడిపించాలని సూచించారు. దీనికి డిపో మేనేజర్ ఒప్పుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సమ్మె విరమించారు.

# కండక్టర్ లేకుండానే బయల్దేరిన బస్సు..
## ప్రయాణికులు చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు తీసుకెళ్లిన డ్రైవర్!



**గోదావరిఖని :** విధి నిర్వహణలో ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వహించాడు. ఆ బస్సులో తనతో పాటు రావాల్సిన కండక్టర్ వచ్చాడో లేడో కూడా పట్టించుకోకుండానే బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లాక కండక్టర్ ఎక్కలేదనే విషయాన్ని ప్రయాణికులు గమనించి చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు బస్సును తీసుకెళ్లాడు. గోదావరిఖని డిపో పరిధిలో సోమవారం ఈ ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. గోదావరిఖని బస్టాండ్ నుంచి కరీంనగర్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ %ూ%027 0286 ( గోదావరిఖని డిపో) బస్సు సోమవారం ఉదయం 11 గంటలకు బయల్దేరాల్సి ఉంది. అయితే హడావుడిగా వచ్చిన బస్సు డ్రైవర్ బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లిన తర్వాత టికెట్లు తీసుకోవడానికి ఎవరూ రాకపోవడంతో పలువురు ప్రయాణికులు అనుమానంతో.. మీరే టికెట్ ఇస్తారా? అని బస్సు డ్రైవర్‌ను అడిగారు. దానికి కండక్టర్‌నే టికెట్లు ఇస్తాడని బదులిచ్చాడు. దానికి మరి బస్సులో కండక్టర్ లేడు కదా అని ప్రయాణికులు ఎదురు ప్రశ్నించడంతో బస్సు డ్రైవర్ షాకయ్యాడు. వెంటనే బస్సును ఆపి.. తిరిగి బస్టాండ్‌కు తీసుకొచ్చాడు.ఈ ఘటనపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కండక్టర్ ఎక్కాడో లేదో కూడా చూడకుండా విధిలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రవర్తనతో బస్సు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని నిలదీశారు. సంబంధిత డ్రైవ ర్‌పై గోదావరిఖని బస్ డిపో మేనేజర్‌కు ప్రయా ణికులు ఫిర్యాదు చేశారు.

# కుమ్మరిగూడలో తాగునీటి గోస..
## నాలుగు రోజులుగా భగీరథ నీళ్లు బంద్!



**షాబాద్, జూన్ 16:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు కాలిపోవడంతో పాటు, మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగునీటి కోసం బిందెలు పట్టుకొని ప్రజలు ట్యాంకర్ల వద్దకు పరిగెత్తుతున్నారు.గ్రామానికి వచ్చిన నీటి ట్యాంకర్ ఒక ఇంటికి రెండు బిందెలు చొప్పున నీటిని అందిస్తుండటంతో తమకు నీరు సరిపోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ హయంలో ఏనాడు కూడా ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడలేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం తాగునీటి బాధలు తప్పడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామంలో తాగునీటి సరఫరా బోర్లను మరమ్మత్తులు చేయించాలని.. తాగునీటి ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అత్యుత్సాహం.. కస్టమర్లను బలవంతంగా పంపించేసి..
# నిలోఫర్ కేఫ్‌ను మూసివేసిన పోలీసులు




**హైదరాబాద్** పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు.ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారు.

## సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్.ప్రియాంక



**హైదరాబాద్, జూన్ 16 :** సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ గా సి.హెచ్.ప్రియాంక ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. ఆ శాఖ స్పెషల్ కమిషనర్ గా ఉన్న డా.హరీష్ ను తెలంగాణ జెన్కో ఎండీ గా బదిలీ చేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ గా ఉన్న సి.హెచ్. ప్రియాంక ను సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఇవాళ ఉదయం సచివాలయంలో డా.హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ తో పాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ గా భాద్యతలను స్వీకరించారు.స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంకకు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎండీ గా వెళ్లిన డా.హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

**షాద్‌నగర్ టౌన్, జూన్16:** ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయిస్తున్న నారాయణ, మేధా పాఠశాలలను సోమవారం తనిఖీ చేసి పాఠశాల ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్, టై బెల్టులు విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలల్లోని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్ వంటి వస్తువులను తప్పకుండా తమ వద్దనే కొనాలని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు చెప్పడం సరికాదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు.

# 'మమ్మల్ని తీసుకెళ్లండి'.. ఇరాన్‌లో భయం గుప్పిట్లో భారత విద్యార్థులు



**ఇజ్రాయెల్-ఇరాన్** మధ్య దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి. పేలుడు శబ్దాలు, సైరన్ల మోతతో ఇరాన్ నిరంతరం అట్టుడుకుతోంది. దాంతో అక్కడున్న భారత విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత త్వరగా తమను తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నారు 'శుక్రవారం తెల్లవారుజామున భారీ పేలుడు శబ్దాలతో నేను నిద్రలోంచి ఉలిక్కిపడి లేచా. నాతోపాటు చాలామంది బేస్‌మెంట్‌కు పరుగులు తీశాం. అప్పటి నుంచి మాకు నిద్రలేని రాత్రులే మిగిలాయి. ప్రతి రాత్రి పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. మేం ఉంటున్న ప్రాంతానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే పేలుడు సంభవించినట్లు తెలిసింది' అని భారత్‌కు చెందిన మెడిసిన్ విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ చెప్పాడు 22 ఏళ్ల ఇంతిసాల్ టెహ్రాన్‌లోని షాహిద్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. ఆ యూనివర్సిటీలో అతడితోపాటు దాదాపు 350 మంది భారత విద్యార్థులున్నారు. అదేవిధంగా 'ఇక్కడ పరిస్థితి ఏం బాలేదు. రోజూ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. తాగునీటిని కూడా భద్రపర్చుకోవాలని అధికారులు చెబుతున్నారు. వైద్యులుగా మారేందుకు ఇక్కడికి వచ్చాం. కానీ ఇప్పుడు ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించాల్సి వస్తోంది. మమ్మల్ని కాపాడండి ప్లీజ్' అని మరో విద్యార్థి ఫైజాన్ నబీ ఆవేదన వెలిబుచ్చాడు.ఇలా ఇరాన్‌లో ఉన్న భారత విద్యార్థులు ఎవరిని కదిలించినా తమ భయాల గురించే పంచుకుంటున్నారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. 'ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితిని అక్కడి భారత ఎంబసీ నిరంతరం గమనిస్తోంది. భారత విద్యార్థుల భద్రత కోసం చర్యలు తీసుకుంటోంది. కొంతమంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. కమ్యూనిటీ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం' అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది.పరిస్థితి మరింత తీవ్రంగా మారితే విద్యార్థులను భారత్‌కు తరలిస్తామని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విషయమై ఇప్పటికే ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు వెల్లడించింది. భారత విద్యార్థుల తరలింపునకు టెహ్రాన్ అంగీకరించినట్లు చెప్పింది. అయితే ప్రస్తుతం గగనతలం మూసినందున.. భూసరిహద్దుల మీదుగా తీసుకెళ్లవచ్చని చెప్పినట్లు తెలిపింది.

# అమెరికాలో కాల్పులు..
## చిన్నారి సహా ముగ్గురు మృతి



**అమెరికా** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్ లో జరిగిన ఈ ఘటనలో ఎనిమిది నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.ఆదివారం రాత్రి వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో కాల్పులు జరిగినట్లు వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు తెలిపారు. 'సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి' అని పోలీసులు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ఘటనలో 8 నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. మరో ఇద్దరు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాపై అణు బాంబులు వేస్తే ఇజ్రాయెల్‌పై పాక్ ప్రతిదాడి చేస్తుంది : ఇరాన్



**ఇజ్రాయెల్-ఇరాన్** దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే పాకిస్థాన్ రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌పై అణుదాడి చేస్తుందని ఇరాన్ పేర్కొంది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడారు. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. కాగా మొహిసిన్ ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో సభ్యుడిగా కూడా ఉన్నారు.టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు.కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికేఅమెరికా ,రష్యా,ఫ్రాన్స్,భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..